క్లుప్తంగా

యాదవులందరూ ఏకంకావాలి



సదర్‌లో పాల్గొన్న జైపాల్‌యాదవ్

తలకొండపల్లి: యాదవులు రాజ్యాధికార దిశలో పయనించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచించారు. రాజ్యాధికారంతోనే యాదవుల జీవితాల్లో వెలుగులు వస్తాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌లో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సదర్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. లక్ష్యాన్ని సాధించేందుకు యాదవులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, సర్పంచ్ కృష్ణమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, యాదవ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్, మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాసురెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసయాదవ్, దశరథ్ నాయక్, కుమార్, ఎల్లయ్య, యాదయ్య, మల్లయ్య, దశరథం, శ్రీశైలం, పర్వతాలు, రామచంద్రయ్య, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పట్నం' బరిలో 39 మంది

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో 58 నామినేషన్లు వచ్చాయని, 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, బీజేపీ నుంచి నోముల దయానంద్‌గౌడ్, సీపీఎం పగడాల యాదయ్య, బీఎస్పీ నుంచి గొరిగె మల్లేశ్ పోటీలో ఉన్నారు. శాసనసభ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. ఈ నెల 3న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 10వ తేదీతో ముగిసింది. శుక్రవారం ఇబ్రహీంపట్నం రిటర్నింగ్ అధికారికి 24 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో సయ్యద్ సిద్ద హుల్లా ఉస్సేన్ (ఇండియా ప్రజాబంధు పార్టీ), సోలిపురం వెంకట్‌రాంరెడ్డి (ఇండిపెండెంట్), చిక్కుడు గుండాలు (ఇండిపెండెంట్), మిర్జాపూర్ రవి (ఇండిపెండెంట్), కొంతం మాధవరెడ్డి (తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ), రమావత్ పద్మ నాయక్ (బీఆర్‌ఎస్ రెబల్), సపావత్ దేవరాం నాయక్ (ఇండిపెండెంట్), తుపాకుల జయంత్ ప్రసాద్ (ఇండిపెండెంట్), బచ్చిగళ్ల సైదులు (ప్రజా వెలుగు పార్టీ), కందాల కృష్ణారెడ్డి (అలియన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫామ్స్ పార్టీ), నోముల దయానంద్ గౌడ్(బీజేపీ), దండెం రాంరెడ్డి (కాంగ్రెస్ రెబల్), డబ్బీకార్ శ్రీనివాస్ (ఇండిపెండెంట్), అంగోత్ ప్రవీణ్ (జన శంకరావం పార్టీ),గోసుకొండ పృథ్వీరాజ్ (తెలంగాణ రిపబ్లిక్ పార్టీ), కుందావరం రవీందర్‌రెడ్డి(ఇండిపెడెంట్), నోముల కార్తీక్ కుమార్ (ఇండిపెండెంట్), బొడ సామేల్(సీపీఎం రెబల్), చింతకింది వీరేశ్ (ఇండిపెండెంట్), చీమల కళావతి జంగయ్య యాదవ్ (భారత చైతన్య యువజన పార్టీ), కంబాలపల్లి రవీందర్‌ప్రసాద్ (ఇండిపెండెంట్), జె. ప్రతాప్ సింహారాయుడు (తెలంగాణ జగీర్ పార్టీ)ల అభ్యర్థులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్‌ఆర్



పార్టీలో చేరిన వారితో కేఎల్‌ఆర్

తుక్కుగూడ: తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్‌ఆర్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలన అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు ఖాయమని, పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, సృజన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు చిగిరింత నర్సింహారెడ్డి, జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి శివశంకర్

చేవెళ్ల: హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించనున్న మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభను విజవయంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శివశంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్ కోరారు. చేవెళ్లలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. వర్గీకరణ కోసం చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మరోసారి ఆశీర్వదించండి

- సేవకుడిగా పనిచేస్తా
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే ఓట్లేయండి
- మల్‌రెడ్డి రంగారెడ్డితోనే ప్రమాదం
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



రోడ్ షోలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధిని చూసే తనకు ఓట్లేయాలని అభ్యర్థించారు. శుక్రవారం కిషన్‌రెడ్డి నందివనపర్తి, చౌదర్‌పల్లి, ధర్మన్నగూడ, చింతుల్ల తదితర గ్రామాల్లో ప్రచారం, రోడ్ షోలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. రూ.3వేల కోట్లకుపైగా నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశానని, ప్రతి గ్రామంలో బీటీ, సీసీ రోడ్లు వేశానని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా చేయించానని గుర్తుచేశారు. అర్హులైన వారికి సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆర్థిక లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. మూడోసారి కేసీఆర్ సీఎం అయితే అసైన్డ్ భూములను పట్టాభూముల మాదిరిగా అమ్ముకునే అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు.

ఇబ్బందులు పెట్టడం నా రక్తంలోనే లేదు

ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడాను తప్పా, మిగతా సమయాల్లో రాజకీయాలు చేయలేదని కిషన్‌రెడ్డి చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఏ పార్టీ వారైన తన వద్దకు వస్తే ఎంతో గౌరవించి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. 15 ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో ప్రశాంతంగా ఉంచినట్లు తెలిపారు. కానీ ప్రస్తుతం వచ్చే నాయకుల వల్ల ఇబ్రహీంపట్నంకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఓడిపోతాననే భయంతోనే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

నందీశ్వరుడి దయతోనే..

నందివనపర్తి గ్రామంలోని నందీశ్వరుడి దయతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సెంటిమెంట్‌లో భాగంగా శుక్రవారం ఉదయమే నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచే ప్రచారాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో నందివనపర్తి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగమ్మ, బీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా, నందివనపర్తి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, ఎంపీటీసీ రజితనాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, సబిత, నాయకులు పాల్గొన్నారు.

లెక్క మించితే చేటే..!

- ఎన్నికల ఖర్చుల వివరాలు పక్కాగా ఉండాలి
- అదుపు తప్పితే తిప్పలే
- ఒక్కో అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు పెట్టొద్దు

అబ్దుల్లాపూర్‌మెట్: జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల హడావుడి మొదలైంది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. అభ్యర్థులు ఎన్నికల్లో రోజువారీగా చేసే ఖర్చుల లెక్క పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అభ్యర్థులు ప్రతిరోజు చేసిన ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి అందించాల్సి ఉంటుంది. అభ్యర్థి రూ. 40 లక్షలకు మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎక్కువ ఖర్చు చేస్తే ఎన్నికల సంఘం వేటు వేసే అవకాశం లేకపోలేదు. దీంతో ఎన్నికల్లో రోజువారీగా చేసే ఖర్చులకు సంబంధించిన వివరాలపై ఎన్నికల పరిశీలకులు అవగాహన కల్పిస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోసం అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను రోజువారీగా లెక్క చెప్పాల్సి ఉంటుంది. పట్టణం, గ్రామాల వారీగా ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘం ఇప్పటికే విడుదల చేసింది.

నిరంతర నిఘా

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ. సీపీఎం, బీఎస్పీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. అభ్యర్థులు చేసే ఖర్చులకు సంబంధించిన వాటిపై వ్యయ పరిశీలకులు నిరంతరం నిఘా పెడుతున్నారు. రోజువారీగా అభ్యర్థులకు షాడోగా ఉంటూ ఖర్చులకు సంబంధించిన వివరాలను సేకరిస్తారు. అభ్యర్థులు ప్రచారంలో చేసిన ఖర్చుల వివరాలను రెండు రోజులకొక్కసారి ఎన్నికల అధికారులకు అందించాల్సి ఉంటుంది. లేకుంటే అధికారులు అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని జెడ్పీటీసీ దశరథ్ నాయక్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని, కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌లు తులసీరాంనాయక్, లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు గంప శ్రీను, సక్రి, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం

- కేసీఆర్ సర్కార్‌ను సాగనంపండి
- వచ్చేది మా ప్రభుత్వమే
- ప్రజల ఆంకాక్షలను నెరవేరుస్తాం
- కసిరెడ్డి నారాయణరెడ్డి



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న నారాయణరెడ్డి, నాయకులు

ఆమనగల్లు: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి జోస్యం చెప్పారు. మరో 20 రోజుల్లో నియంత పాలన పోయి కాంగ్రెస్ ప్రజాపాలన వస్తుందని స్పష్టం చేశారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత, అరాచక, అవినీతి పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మాయమాటలు చెప్పే కేసీఆర్ సర్కార్‌ను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం జరుగుతుందని ప్రకటించారు. ఆరు గ్యారంటీ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నారాయణరెడ్డి కోరారు. ర్యాలీలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఆమనగల్లు పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ అనిత, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మానయ్య, నాయకులు రాములు, అప్పం శ్రీను, కాలె మల్లయ్య, బాబా, కాసోజు రాము, కృష్ణనాయక్, సురేశ్‌నాయక్, రాఘవేందర్, నాజర్ పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న నారాయణరెడ్డి

కడ్తాల్: కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబసభ్యులు, పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఉదయం మైసిగండి మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణరెడ్డిని ఆశీర్వదించి, శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ వేసేందుకు కల్వకుర్తికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, యాట నర్సింహ ఉన్నారు.

నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీగా కల్వకుర్తికి వెళ్లారు. జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్ రెడ్డి, మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, డేవిడ్, శంకర్ నాయక్, అంజయ్యగుప్తా పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' రాజ్యంతోనే పేదల సంక్షేమం



గుర్రం కేశవులు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం అందరూ కృషి చేయాలని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయణపల్లి తాండాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండాకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా గుర్రం కేశవులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుర్రం కేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లేశ్‌నాయక్, నాయకులు శ్రీధర్ నాయక్, రాజ్యానాయక్, రాజు, హర్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడిస్తాం

మంచాల: అధికార దాహంతో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్దన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుడమోని జయమ్మ మండిపడ్డారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓడిపోతామని భయంతో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసి భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మండల కన్వీనర్ నరేందర్ రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, మల్లేశ్, వీరేశ్‌గౌడ్, వెంకటేశ్, రాందాస్ సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేక దాడులు

యాచారం: ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ ర్యాలీకి వచ్చిన ప్రజాబలాన్ని చూసి, ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు దాడికి పాల్పడ్డారని యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనువాస్‌రెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓటమి భయంతో కాంగ్రెస్ శ్రేణులపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో నల్లవెల్లి ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీపతిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, అమృతాసాగర్, శ్రీనువాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

తలకొండపల్లి: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. నారాయణరెడ్డి గెలుపునకు కృషి చేస్తానని సుధాకర్ రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి అంజయ్యగుప్తా, చిత్తరంజన్తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ మేలు

హుడాకాంప్లెక్స్: పేదల పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ మేలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్, లక్ష్మీనగర్ కాలనీల్లో పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని, చేతి గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, రాముగౌడ్, రవీంద్ర, ఇమ్రాన్‌అలీ, సంతోష్, నిర్మలారెడ్డి, అరుణ, రవళి, సుశీల పాల్గొన్నారు.

కల్వకుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- బీజేపీ అభ్యర్థి ఆచారి



ర్యాలీలో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి స్పష్టం చేశారు. శుక్రవారం కల్వకుర్తిలో నామినేషన్ దాఖలు చేసేందుకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశానని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తికి తరలిన బీజేపీ నాయకులు

కడ్తాల్: కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు, మండల కేంద్రం నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు శుక్రవారం బైక్‌లపై బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి, ఆచారిని గెలిపించాలని నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, మహేశ్, మాన్యనాయక్, శంకర్‌నాయక్, సాయిలాల్‌నాయక్, భగీరథ్, సాయిప్రభు, డాక్టర్ రమేశ్ ఉన్నారు.

తండ్రి కోసం తనయ ఆరాటం

- మంచిరెడ్డిని గెలిపించండి
- ఎల్మినేడులో కిషన్‌రెడ్డి కోడలు, కుమార్తె ప్రచారం



ప్రచారం చేస్తున్న కిషన్‌రెడ్డి కుమార్తె సీతల్, కోడలు మౌనిక

ఇబ్రహీంపట్నం రూరల్: మంచికి మారుపేరైన బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిపించాలని ఆయన కుమార్తె సీతల్, కోడలు మౌనిక ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. శుక్రవారం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్వగ్రామంలో ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అడిగారు. ఆడబిడ్డల ప్రచారాన్ని చూసిన గ్రామస్తులు.. తప్పకుండా కిషన్‌రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కాంగ్రెస్ వస్తే అరాచకమే

మంచాల: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి జరగదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్, ఎంపీపీ నర్మద అన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నేడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

మంచిరెడ్డిదే గెలుపు

అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ రాజేశ్ ధీమా వ్యక్తం చేశారు.

సారా, బెల్లం పానకం ధ్వంసం



అధికారులు స్వాధీనం చేసుకున్న నాటు సారా

కడ్తాల్: ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా స్వాధీనం చేసుకొని, బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. మండల పరిధిలోని రేఖ్యా తండాలో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 4,600 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. నాటు సారా విక్రయిస్తున్న మంగ్లీ, సాలి, చౌలీని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. నాటు సారా తయారికి బెల్లం సరఫరా చేస్తున్న మక్తమాధారం గ్రామానికి చెందిన బాబా పరారీలో ఉన్నాడని, త్వరలో అరెస్ట్ చేస్తామని సీఐ తెలిపారు. బెల్ట్‌షాపులు నిర్వహించినా.. అక్రమంగా మద్యాన్ని నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మా జోలికి వస్తే సహించం

- కాంగ్రెస్ కుట్రలను ప్రజలు తిప్పికొడతాం
- బీఆర్‌ఎస్‌ది దాడుల సంస్కృతి కాదు
- గులాబీ పార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రశాంతంగా జరుగుతున్న నామినేషన్ ర్యాలీలో ఉద్రిక్తత వాతావరణానికి కాంగ్రెస్ పార్టీ కారణమని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు గోపగాళ్ల బాబు మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా ఇబ్రహీంపట్నంలో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. ఎన్నడూ లేని విధంగా దాడులు, దౌర్జన్యాలతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గుండాగురిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు సమన్వయం పాటించారని తెలిపారు. రాజకీయాల కోసం సామాన్యులను ఇబ్బందులకు గురి చేయడం తగదని హితవుపలికారు. గురువారం జరిగిన దాడిలో 35 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు, పోలీసులు గాయపడ్డారని తెలిపారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగల్ల మహేందర్, వనం శ్రీనివాస్, కోల నాగేశ్, నాయకులు సుధాకర్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, శ్రీను, ప్రవీణ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

ఓటమి భయంతోనే కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీలో గుండాలతో వచ్చి దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతిలో మూడు సార్లు అన్నదమ్ములు ఓడిపోయారని, మరోసారి ఓటమికి సిద్ధం కావాలని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బుగ్గరాములు పాల్గొన్నారు.

ఓర్వలేక దాడులు

అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి వర్గీయులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడ్డారని అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కిషన్‌గౌడ్, బాటసింగారం సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, చక్రవర్తిగౌడ్, ధనుంజయ్యగౌడ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. శాంతియుతంగా ఉన్న నియోజకవర్గంలో రంగారెడ్డి వర్గీయులు అల్లర్లు సృష్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడికి పాల్పడితే బీఆర్‌ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, రంగారెడ్డిని గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్, కోట రాధాలక్ష్మారెడ్డి, ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్, నాయకులు కోట లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మొగుళ్ల వినయ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, పన్నీర్ రాజేశ్, మందుగుల సతీశ్, నారం వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.